**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం**

**వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం**

**వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.**

**బులెటిన్ నెం. XXXII/23/2021**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 24.03.2021 (బుధవారం) నుండి 28.03.2021 (ఆదివారం) వరకు**

**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

## గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 33-37 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19-24 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

## రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు రెండు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములతో కూడిన తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 36-41 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19-26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

### వరి:

- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.5 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 0.5 మీ.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మీ.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో కాండంతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు, 10 కిలోల కార్బోఫ్యురాన్ 3G గుళికలు లేదా 4 కిలోల క్లోరాంట్రానిలిప్రోల్ గుళికలను ఎకరా పొలంలో వేసుకోవాలి.



వరిలో అగ్గి తెగులు

### మొక్కజొన్న:

- రబి మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లుగా గమనించడమైనది. నివారణకు,
  - విషపు ఎర తయారు చేసుకోవడానికి గాను 10 కిలోల వరి తవుడులో 2 కిలోల బెల్లంను కలిపి 2-3 లీ నీటిని చేర్చి సుమారు 12 గంటల పాటు పులియనిచ్చి మరుసటిరోజు 100 గ్రా. థైడికార్బ్ ను కలుపుకొని ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేసుకోవాలి.
  - ఎమమేక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా థైమేమిథాక్సాన్ 9.5% + లామ్డసైహలోత్రిన్ 12.6% - 0.5మి.లీ. లేదా క్లోరాన్‌ట్రనిలిప్రోల్ 0.3 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.



మొక్కజొన్నలో కత్తెర పురుగు

## వేరుశనగ:

- వేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించినట్లైతే, నివారణకు 1.0 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో టిక్కా ఆకుమచ్చ తెగులు గమనించినట్లైతే, నివారణకు 1.0 మి.లీ. టెబ్యుకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



వేరుశనగలో పొగాకు లద్దెపురుగు



వేరుశనగలో టిక్కా ఆకుమచ్చ తెగులు

## కూరగాయలు:

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,
  - లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు యొక్క ఉధృతిని పర్యవేక్షించుకోవాలి.
  - పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.
  - 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- కూరగాయ పంటలలో పొగాకు లద్దెపురుగు గమనించినట్లైతే, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు గమనించినట్లైతే, నివారణకు 2 గ్రా. కార్బెండజిమ్ + మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో బాక్టీరియా ఆకుమచ్చ తెగుళ్ళు గమనించినట్లైతే, నివారణకు 30 గ్రా. కాపర్ఆక్సిక్లోరైడ్ + 1 గ్రా. ప్లాంటమైసిన్ మందును 10 లీటర్ల నీటికి కలిపి వారం వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.
- మిరపలో తామర పురుగులు గమనించినట్లయితే నివారణకు, 0.3 మి.లీ. స్పైనోసాడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



మిరపలో సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు



మిరపలో తామర పురుగుల వల్ల పైముడత

## మామిడి:

- మామిడిలో పిందె రాలటం గమనించడమైనది. నివారణకు, 2 మి.లీ. నాప్తలీన్ అసిటిక్ ఆమ్లం మందును 10 లీటర్ల నీటికి కలిపి 15రోజుల వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.
- మామిడిలో తేనె మంచు పురుగు, పిండి నల్లి మరియు పొలుసు పురుగుల ఉధృతి గమనించడమైనది. నివారణకు, 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును + 2.5 మి.లీ వేపనూనెను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.





మామిడిలో తేనెమంచు పురుగు

## పశువులు మరియు కోళ్ళు:

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో కోళ్ళలో కొక్కెర తెగులు, గొర్రెలలో చిటుకు, మశూచి వ్యాధి మరియు PPR సోకుటకు అనుకూలం. వీటి నివారణకు, టీకాలు వేయించాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్

ఫోన్. నెం 040-24016901